మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :196 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 14-12-2024 పేజీలు :4 వెల : 2రూ

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీ..

## పెండింగ్ నిధులు విడుదల చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ గ్రాంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సహా పలు కొత్త రైల్వే లైన్ అంశాలను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ. 1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శుక్రవారం(డిసెంబర్ 13) నిర్మల సీతారామన్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి.. పలు అంశాలపై చర్చించారు. పునర్విభజన చట్టంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ. 450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించినా.. కొన్నేళ్లుగా వాటిని విడుదల చేయలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని సీఎం రేవంత్ కేంద్రమంత్రికి వివరించారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు అయిన రూ. 703.43 కోట్లను ప్రభుత్వమే భరించిందని, అందులో ఏపీ వాటా రూ. 408.49 కోట్లను ఇప్పించాలని కోరారు. పునర్విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన రావాలని మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ. 495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అనంతరం కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి.. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశాన్ని ఆయనతో చర్చించారు. వికారాబాద్ %-% కృష్ణా స్టేషన్ మధ్య కొత్త రైలు మార్గం, కల్వకుర్తి %-% మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. డోర్నకల్ %-% మిర్యాలగూడ, డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని రైల్వేమంత్రిని కోరారు సీఎం రేవంత్ రెడ్డి.

# వరుసగా ఆరోసారి ఛాన్స్!



**నమస్తే హైదరాబాద్ :** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ 2024 విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. తొలిసారి 2019లో 34వ ర్యాంకు, 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానం, 2022లో 36వ స్థానం, 2023లో 32వ స్థానంలో నిలిచారు. 2024లో ఏకంగా 4 స్థానాలు ఎగబాకి 28వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో రెండో మహిళ రోష్ని నాడార్ మల్హోత్రా, మూడో మహిళ కిరణ్ మజుందార్-షా. గ్లోబల్ చేంజ్ మేకర్లలో ఈ ముగ్గురు ఈ భారతీయ మహిళలు తమ తమ రంగాలలో విశేషమైన పురోగతిని సాధించారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో 28వ స్థానంలో నిలిచిన నిర్మలా సీతారామన్ రాజకీయాలలోకి రాకముందు సీతారామన్ %ఖఖ%లోని అగ్రికల్చరల్ ఇంజనీర్స్

2లో

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ.



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. పలువురు కేంద్రమంత్రులు, పార్టీ పెద్దలను కలిసే పనిలో ముఖ్యమంత్రి బిజీబిజీగా ఉన్నారు. మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ పెద్దలతో కీలక భేటీ జరగనుంది. మరోవైపు రాష్ట్రంలో పలుప్రాజెక్టుల కోసం నిధుల మంజూరు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రులను కోరనున్నారు. ఇప్పటికే గురువారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రదాన్‌తో భేటీ అయ్యారు సీఎం రేవంత్. రీజినల్ రింగ్ రోడ్డుకు అవసరమైన టెక్నికల్, ఎకనామికల్ క్లియరెన్స్‌లు వెంటనే ఇవ్వాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్టీ ఎంపీలతో కలిసి నితిన్ గడ్కరీతో భేటీ అయిన సీఎం రేవంత్. హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాద్-విజయవాడ ఆరులైన్ల విస్తరణ డీపీఆర్ ఆమోదించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో పలు నేషనల్ హైవేలకు నిధులు కేటాయించాలని.. కొన్ని రోడ్ల అలైన్‌మెంట్ మార్చాలని విజ్ఞప్తి చేశారు. పలు ప్రాజెక్టు వద్ద రోప్ వేలు ఏర్పాటు చేయాలని కోరారు.కీలక విషయాల ప్రస్తావన..

కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీలో సీఎం రేవంత్ కీలక విషయాలను ప్రస్తావించారు.. రీజినల్ రింగ్ రోడ్ మొత్తానికి కేంద్ర కేబినెట్ ఆమోదం, రేడియల్ రోడ్లు, మెట్రో ఫేజ్ %-% 2, మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్ర సహాయం, మూసీ %-% గోదావరి నదుల అనుసంధానం, హైదరాబాద్ సీవరేజీ మాస్టర్ ప్లాన్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి చేయూత, సింగరేణికి గనుల కేటాయింపు చేయాలని కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

నవోదయాల విషయంలో ప్రదాన్‌కి సీఎం కృతజ్ఞతలు మరో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. నవోదయ విద్యాలయాలు లేని ఇతర జిల్లాలకు కూడా కేటాయించాలని, అలాగే తెలంగాణకు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కాంగ్రెస్ ఎంపీలతో కలిసి కిషన్‌రెడ్డి నివాసంలో కలిసారు సీఎం. తెలంగాణలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చేందుకు కృషి చేయాలని కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆర్‌ఆర్‌ఆర్, హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 తోపాటు హైదరాబాద్, వరంగల్‌ల్లో సీవరేజీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్%రి% సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు సహా పలు అంశాలపై కిషన్‌రెడ్డితో సీఎం చర్చించారు.

# గవర్నర్ గ్రీన్ సిగ్నల్.. కేటీఆర్ అరెస్ట్ తప్పదా



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 13: ఫార్ములా ఈ రేసు కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ నుంచి అనుమతి రావడంతో ఏసీబీ ఇక విచారణను ప్రారంభించనుంది. మొదట కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్‌లో భారీ స్కాం జరిగినట్లు రేవంత్ సర్కార్ గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా నిధుల చెల్లింపులు జరిగాయని విచారణలో బయటపడింది. రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీతో ఒప్పందం, చెల్లింపులు జరిగినట్లు తేలింది. ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే గత ప్రభుత్వం చెల్లింపులు చేసిందని... నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థలకు నిధులు మళ్లింపులు జరిగాయి. ఫార్ములా ఈ రేసింగ్‌లో అడ్డగోలుగా వ్యవహారం జరిగిందని రేవంత్ సర్కార్ గుర్తించింది. దీంతో ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంపై దర్యాప్తు ఏసీబీకి ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. 2023లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రేసింగ్ నిర్వహించింది. అందుకోసం విదేశీ సంస్థతో ఒప్పందం కేసీఆర్ సర్కార్ కుదుర్చుకుంది. ట్యాంక్ బండ్ చుట్టూ మూడు కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించ లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. ఆర్థిక శాఖ అనుమతులు లేకుండానే ఎమ్ఏయూడీ నుంచి రూ. 55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లింపులు జరిగాయి.

# అర్జున్ అరెస్ట్‌పై సీఎం రేవంత్ ఏమన్నారంటే



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 13: ప్రముఖ హీరో అల్లు అర్జున్ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. "ఇందులో నా జోక్యం ఏమీ ఉండదు" అని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులే అని.. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే నటుడు మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులున్నాయన్నారు. అలాగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై సీఎం మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చ లేదన్నారు. ఓవైపు సీరియస్‌గా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇంకో వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. క్యాబినెట్ విస్తరణ జరగాలంటే పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం, ముఖ్యనేతలతో చర్చలు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు అల్లు అర్జున్ అరెస్ట్‌పై ప్రముఖులు స్పందించారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ విషాదకరమైన తొక్కిసలాట ఘటన పోలీసు శాఖ వైఫల్యమే తప్పు, తన ప్రశంసలు, విజయాలతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గర్వాన్ని తెచ్చిపెట్టిన జాతీయ అవార్డు గ్రహీత స్టార్ అల్లుఅర్జున్ తప్పు కాదన్నారు. అతను నేరుగా బాధ్యత వహించని దానికి అతనిని జవాబుదారీగా ఉంచడం అన్యాయం , అసమంజసమైనదనారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లోని దైహిక సమస్యలు, లోపాలను పరిష్కరించడానికి బదులుగా, ప్రముఖ చిహ్నాన్ని లక్ష్యంగా చేసుకోవడం పరిపాలనపై చెడుగా ప్రతిబింబిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. జవాబుదారీతనం నిజంగా ఎక్కడ ఉందో - ప్రజా భద్రతను కాపాడే బాధ్యత కలిగిన వారితో నిర్ధారించుకోవాలని హితవుపలికారు. అల్లు అర్జున్ తన రచనలకు గౌరవం ఇవ్వాలని.. నేరస్థుడికి తగిన చికిత్స కాదని ఎమ్మెల్యే రాజాసింగ్ అభిప్రాయపడ్డారు. కాగా.. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన కేసులో హీరో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈనెల 4న పుష్ప 2 ప్రిమియర్ షో విడుదల సందర్భంగా సంధ్యా థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృత్యువాత పడింది. ఈ ఘటనపై రేవతి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం అల్లు అర్జున్ నివాసానికి వెళ్లిన చిక్కడపల్లి

2లో

# వరుసగా ఆరోసారి ఛాన్స్!

అసోసియేషన్, %దీదీజ% వరల్డ్ సర్వీస్‌లో కీలక పదవులను నిర్వహించారు. ఆమె భారత జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా కూడా పనిచేశారు. ఇక ఈ జాబితలో భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఆమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా 82వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 91వ స్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. ఈ జాబితాలో బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ 8వ స్థానం, అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ 9వ స్థానం, ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ 23 వ స్థానంలో ఉన్నారు. కాగా ఫోర్బ్స్ యేటా వ్యాపారం, వినోదం, రాజకీయాలు, దాతృత్వం, విధాన రూపకల్పన వంటి పలు రంగాలకు చెందిన ప్రభావవంతమైన వ్యక్తుల ర్యాంకింగ్‌ను విడుదల చేస్తుందన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా వంద మంది శక్తివంతమైన మహిళల జాబితాను విడుదల చేసింది.

# అర్జున్ అరెస్ట్‌పై సీఎం రేవంత్ ఏమన్నారంటే

పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. వైద్యపరీక్షలు పూర్తి అయిన అనంతరం నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్‌ను తీసుకొచ్చారు. కాసేపట్లో అల్లు అర్జున్‌ను మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చనున్నారు. ఈ క్రమంలో అల్లు అర్జున్ విషయంలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

## ఇందిరమ్మ ఇళ్ళను పారదర్శకంగా సర్వే చేయాలి - మండల స్పెషల్ ఆఫీసర్ కె. అశోక్



నాగారం, నమస్తే హైదరాబాద్: (డిసెంబర్ 13) ఇందిరమ్మ ఇళ్లను పారదర్శకంగా సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్ళను అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా విద్యాధికారి కే. అశోక్ అన్నారు. శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్లను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి. బ్రహ్మయ్య, ఎంపీడీవో కే.మారయ్య, ఎంఈఓ ప్రభాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శిలోజు లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జగదీశ్వర్ రెడ్డి



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 13) నాగారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణంతో మరణించిన శిలోజు లక్ష్మీనారాయణ కుటుంబాన్ని శుక్రవారం మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సందర్శించి లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 13) నాగారం మండలం కేంద్రానికి చెందిన శిలోజు లక్ష్మీనారాయణ అనారోగ్యం వలన మరణించగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ శుక్రవారం లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయ అందించారు.అలాగే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ,కన్నేబోయిన వెంకట బిక్షం, గ్రామ శాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరధ,మాజీ జడ్పీటీసీ కడియం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింత శ్రీకాంత్ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత శ్రీకాంత్ గురువారం రాత్రి టూవీలర్ వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుకు తగిలి మృతి చెందాడు . చింత శ్రీకాంత్ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన. బిఆర్ఎస్ పార్టీమండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల పార్టీ నాయకులు ఏల సుందర్, జోగు సోమ నరసయ్య, చింత యాదగిరి, భాష పాక యాదగిరి, గుండె రమేష్, సామ్రాట్, ప్రదీప్,నరేష్, సోమేశ్, కిరణ్, తదితరులు, పాల్గొన్నారు

# మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సంతాప సభ లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల

### నాకు రాజకీయ దీపం ...ఓరుగంటినే ఎమ్మెల్యే మందుల సామేలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్13: నా రాజకీయ భవిష్యత్తు పునాది కీర్తిశేషులు ఓరుగంటి సత్యనారాయణ నేనని ఆత్మీయ సమ్మేళనాన్ని ఒంటి చేత్తో నడిపించిన ఘనత ఆయనకే దక్కిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో సభాధ్యక్షులు పోలవరపు సంతోష్ ఆధ్వర్యంలో సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయినిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నా వెంట ఉండి, నన్ను ముందుకు నడిపించిన ఘనత కూడా ఆయనదే అని అన్నారు. అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత మేధావులు ముందుకు నడవాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యుల బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అలుపెరగని పోరాటం చేసిన వీరుడు ఓరుగంటినెనని కొనియాడారు. పదవుల ముఖ్యం కాదని పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. కుటుంబ సభ్యులతో కూర్చొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సంకినేని రవీందర్రావు సంకినేని గోవర్ధన్ రావు, గుడిపూడి వెంకటేశ్వరరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాజీ మార్కెట్ చైర్మన్ వై వెంకటేశ్వర్లు తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, దాయం ఝాన్సీ రాజిరెడ్డి గుండగాని రాములు గౌడ్ పులుసు వెంకటనారాయణ గౌడ్, మాన్సింగ్, కలకోట్ల మల్లేష్, బొంకూరు జలంధర్ రిటైర్డ్ ఉద్యోగులు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు కార్పొరేటర్ లతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీహా శంకుస్థాపనలు



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో హాఅభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పీఏసీ చైర్మన్ ,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే హాఅరికపూడి హాగాంధీ అన్నారు. శేరిలింగంపల్లి హాసర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి,కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల హాఅభివృద్ధి లో భాగంగా హారూ. రూ. 3 కోట్ల 12 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ హారోడ్ల నిర్మాణం హాపనులకు ఆయా డివిజన్ ల హాకార్పొరేటర్ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ లో కార్పొరేటర్ హారాగం నాగేందర్ యాదవ్ తో హాడివిజన్ పరిధిలోని హాపాపిరెడ్డి కాలనీ ,రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, సైబర్ మెడోస్ కాలనీలలో రూ.1 కోటి 43 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. కొండాపురి డివిజన్ లో హా పరిధిలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని విఠల్ రావు నగర్, కావూరి హిల్స్ కాలనీలలో రూ.66 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డిలతో కలిసి హాసీసీ రోడ్ల నిర్మాణం పనులకు నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గచ్చిబౌలి డివిజన్ లో టెలికాం నగర్, సాయి ఐశ్వర్య , మధుర నగర్ కాలనీలలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలతో హారూ.1 కోటి హా3 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హా హాసంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతీ డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపటమే తన లక్ష్యమని , ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి హాతోడ్పాటుతో అధిక నిధులు మంజూరు చేయిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హానాయకులు, కార్యకర్తలు,ఆయా డివిజన్ హాకాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చింత శ్రీకాంత్ మృతదేహానికి నివాళులర్పించిన నల్ల శ్రీరాములు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత శ్రీకాంత్ రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుకు తగిలి మృతి చెందాడు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తన నాయకులు కార్యకర్తలతో జనగామ ఏరియా ఆసుపత్రికి వెళ్లి చింత శ్రీకాంత్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విజయ డైరీ కాసారాపు ధర్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎనుముల నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,



# ఆన్ లైన్ లో విషం ఆర్డర్ చేసి తాగి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఆత్మహత్య



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్: ఆన్?లైన్?లో విషం ఆర్డర్ చేసి తాగి సాఫ్ట్?వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భర్త వేధింపులు, మనస్పర్థలు కారణంగా నాగలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. 5 నెలల క్రితమే కాంట్రాక్టర్ మనోజ్?తో నాగలక్ష్మికి వివాహం అయింది. పెళ్లైన కొత్తలో అంతా బానే ఉన్నప్పటికీ ఇటీవల తరచూ ఇద్దరు మధ్య గొడవలు జరిగాయి. దీంతో.. క్షణికావేశంలో నాగలక్ష్మి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఆన్?లైన్?లో విష పదార్థాలు ఆర్డర్ చేసుకున్న నాగలక్ష్మి ఆ విషం తాగేసింది. గురువారం ఉదయం నాగలక్ష్మి చనిపోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్?కు తరలించారు. నాగలక్ష్మి తల్లితండ్రులు భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలి..

- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి..
- నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- కొడకండ్ల, దేవరుప్పుల మండలాల మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



పాలకుర్తి (నమస్తే హైదరాబాద్): పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరుప్పుల, కొడకండ్ల మండల%శ%లోని, వివిధ గ్రామాల నాయకులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసినా ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,

ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు,పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు,కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

ఎమ్మెల్యే వెంట ఏఎంసీ మార్కెట్ చైర్మన్ లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, నల్ల శ్రీరామ్, వెంగళ్ రావు, యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య కు వినతి పత్రం అందజేసిన టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్

నమస్తే హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ పథకం క్రింద జర్నలిస్ట్ లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబాఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు నివాస యోగ్యకరమైనటువంటి ఇండ్ల స్థలాలు అందజేసి, ఇందిరమ్మ గృహ పథకంలో మొదటి ప్రాదాన్యత కల్పించి ఇండ్లు కట్టించి ఇవ్వాలని,చాలామంది జర్నలిస్టులు అద్దె గృహాల్లో ఉంటూ దయనీస్థితిలో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని గృహ పథకం లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారువారితో పాటు



జర్నలిస్ట్ లు వెంకటేష్, హనుమంతు, సందీప్ రెడ్డి, సంతోష్, నరేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు తీపికబురు..



హైదరాబాద్, డిసెంబర్ 13: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. అదేంటంటే.. ప్రతి సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత పొందని విద్యార్థుల కోసం నిర్వహించే సప్లిమెంటరీ పరీక్షలను ఇకపై రెండు సార్లు నిర్వహించాలని నిర్ణయించింది. ఏదైనా సబ్జెక్టులో తప్పితే ఏడాది వరకు వేచి ఉండకూడదన్న అభిప్రాయంతో సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విధానం ఈ ఏడాది నుంచే రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో అమలులోకి రానుంది.దీంతో ఇకనుంచి సెమిస్టర్ పరీక్షల్లో ఏదైనా ఒక సబ్జెక్టులో తప్పినా.. వెంటనే ఆ సబ్జెక్ట్ పరీక్షలు రాసి పాసయ్యేందుకు వీలవుతుంది. అంటే.. ఏడాది వరకు వేచి చూడాల్సిన అవసరం లేదన్నమాట. కాగా గత ఏడాది వరకు జూన్ నెలలో మాత్రమే సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేవారు. ఇక నుంచి జూన్‌తో పాటు డిసెంబరు లేదా జనవరిలోనూ సప్లిమెంటరీ పరీక్షలు జరుపుతారు. ఈ ఏడాదికి డిసెంబర్ 30వ తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలో ప్రతీ ఏటా డిప్లొమా కోర్సుల్లో దాదాపు 30 వేల మంది వరకు ప్రవేశాలు పొందుతుంటారు. ఇక ప్రభుత్వ బడుల్లో 'ఫేషియల్ రికగ్నైజేషన్' షురూ.. బోధన, బోధనేతర సిబ్బందికి అమలు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో 'ఫేషియల్ రికగ్నైజేషన్' హాజరు అమలు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిని ప్రభుత్వ బడుల్లోని పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది అందరికీ అమలు చేసేయాలని ప్రభుత్వం భావిస్తుంది. దీనిలో భాగంగా తొలుత పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేయనుంది. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, మోడల్ స్కూళ్లు, సాధారణ గురుకులాలు, కేజీబీవీలు, యూఆర్ఎస్ పాఠశాలల్లో అమలు చేసేలా డీఈవోలు చర్యలు తీసుకోవాలని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు జారీ చేశారు.

# అల్లు అర్జున్ అరెస్ట్.. కేటీఆర్ రియాక్షన్ ఇది



సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో హీరో అల్లు అర్జున్ అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ అరెస్ట్‌పై బీఆర్ఎస్ లీడర్ కేటీఆర్ కీలక ట్వీట్ చేశారు. జాతీయ పురస్కారం అందుకున్న స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్.. పాలకుల అభద్రతాభావానికి పరాకాష్ట అని కేటీఆర్ విమర్శించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనకు నేరుగా బాధ్యుడు కాని అల్లు అర్జున్‌ను.. సాధారణ నేరస్తుడిగా ట్రీట్ చేయడం సరికాదని తెలిపారు. ప్రభుత్వ తీవ్రచర్యను ఖండిస్తున్నాను. హైడ్రా కూల్చివేతలతో ఇద్దరి చావుకు బాధ్యుడైన రేవంత్‌రెడ్డిని కూడా ఇదే లాజిక్‌తో అరెస్ట్ ఎందుకు చేయరని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.మరోవైపు అల్లు అర్జున్‌పై %దీచీ 118 (1), దీచీ% 105 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అల్లు అర్జున్‌పై 105 సెక్షన్ కింద నాన్‌బెయిలబుల్ కేసు నమోదు కాగా.. నేరం రుజువైతే 105 సెక్షన్ కింద 5 నుంచి పదేళ్లు జైలుశిక్షపడే అవకాశం ఉంది. అటు %దీచీ% 118 (1) కింద ఏడాది నుంచి పదేళ్ల పాటు జైలు శిక్ష పడే అవకాశం కాగా.. సెక్షన్ 105 ప్రకారం ఒక వ్యక్తి మరణానికి పరోక్షంగా కారణమైతే.. 5 నుంచి 10 ఏళ్ల జైలుశిక్ష పడే అవకాశం ఉంది. ఇక 118(1) కింద ఉద్దేశపూర్వకంగా వ్యక్తిని గాయపరిస్తే 3 ఏళ్ల జైలుశిక్ష పడే అవకాశం ఉంది. అటు చిక్కడపల్లి %ూా% నుంచి ఉస్మానియా ఆసుపత్రికి అల్లు అర్జున్ తరలించారు. గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల తర్వాత.. నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్‌ను తరలించనున్నారు పోలీసులు. అల్లు అర్జున్‌ని రిమాండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీని ప్రకారం రిమాండ్ రిపోర్ట్ రెడీ చేస్తున్నారు. అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను సైతం రికార్డు చేస్తున్నారు పోలీసులు.

# సినిమా



## కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు





సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ ను ఎలా బాధ్యుడిని చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు 'వియ్ ఆల్ స్టాండ్ విత్ అల్లు అర్జున్'అంటూ సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేస్తున్నారు. తాజాగా కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అల్లు అర్జున్ అరెస్ట్ పై స్పందించారు. సోషల్ మీడియా వేదికగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు కురిపించారు. ' సినిమా ఇండస్ట్రీ, నటీ నటుల పట్ల కాంగ్రెస్ పార్టీకి గౌరవం లేదు. హీరో అల్లు అర్జున్ అరెస్టుతో ఇది మరోసారి నిరూపితమైంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం, స్థానిక అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఇప్పుడు ఈ తప్పును ఇతరులపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే ఇలాంటి పబ్లిసిటీ స్టంట్స్ చేస్తున్నారు. తొక్కిసలాట ఘటన బాధితులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారమిచ్చి ఆదుకోవాలి. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి. వీటిని వదిలేసి నిత్యం సినీ నటీనటులపై విరుచుకుపడడం తగదు. గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది' అంటూ ట్విట్టర్ వేదికగా రేవంత్ సర్కారుపై మండి పడ్డారు అశ్వినీ వైష్ణవ్. అంతకు ముందు బీజేపీ ఎంపీ, రేసు గుర్రం విలన్ రవి కిషన్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించారు. 'అల్లు అర్జున్ అంతర్జాతీయ కళాకారుడు. ఆయన పట్ల ఈ రకమైన ప్రవర్తన ఊహించలేనిది. అతను పెద్దమనిషి, పెద్ద పన్ను చెల్లింపుదారుడు కూడా. బట్టలు కూడా వేసుకోనివ్వకుండా పిల్లలు, తల్లిదండ్రుల ముందే తీసుకెళ్లారు. వ్యక్తిగత ద్వేషంతోనే ఆయనపై ఈ పని చేసినట్లు తెలుస్తోంది. దీనికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఓ అంతర్జాతీయ కళాకారుడి పట్ల పోలీసులు ఈ విధంగా ఎలా ప్రవర్తించారనే దానిపై విచారణ జరగాలి' అని రవి కిషన్ డిమాండ్ చేశారు.



## పుట్టగొడుగులు తీసుకుంటే ఏం జరుగుతుందో తెలుసా?



పుట్టగొడుగుల గురించి తెలియని వారుండరు. వీటి రుచి అమోఘం. పుట్ట గొడుగులను నూడుల్స్, శాండ్‌విచ్‌లు, ఫ్రైడ్ రైస్ వంటి వివిధ రకాల ఆహారాలల్లో ఉపయోగిస్తారు. పుట్టగొడుగులు ఆహార రుచిని పెంచడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే నిపుణులు దీన్ని పోషకాల పవర్‌హౌస్ అంటారు. మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..సమృద్ధిగా పోషకాలు

పుట్టగొడుగులలో అవసరమైన విటమిన్లు, విటమిన్ డి, బి-విటమిన్లు, సెలీనియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది

పుట్టగొడుగులలో బీటా-గ్లూకాన్స్, రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే ఇతర సమ్మేళనాలు ఉంటాయి. కాబట్టి దీనిని తీసుకోవడం వల్ల శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని పుంజుకుంటుంది.మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది

పుట్టగొడుగులలోని ఎర్గోథియోనిన్, యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. మతిమరుపును కూడా తగ్గిస్తుంది.

యాంటీఆక్సిడెంట్లు అధికం

పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్, గ్లూటాతియోన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా రక్షిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

గుండెకు మేలు

పుట్టగొడుగులలో కొలెస్ట్రాల్ ఉండదు. సోడియం తక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇందులోని పొటాషియం కంటెంట్ బ్లడ్ ప్రెజర్ లెవల్స్ ను హెల్దీగా మెయింటైన్ చేయడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

పేగు ఆరోగ్యానికి

పుట్టగొడుగుల్లో ప్రీబయోటిక్స్ ఉంటాయి. ఇది మానవ శరీరంలోని మంచి బ్యాక్టీరియాకు పోషణనిస్తుంది. ఇది జీర్ణక్రియ, మొత్తం గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. వీటన్నింటికీ అదనంగా, పుట్టగొడుగులు శాఖాహార ఆహారాలకు అద్భుతమైన ఆహారంగా చెప్పవచ్చు. వీటిల్లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అందువల్లనే వీటిని రెగ్యులర్ గా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

## 2024లో దూసుకుపోయిన భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం..



భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం 2024లో బలమైన డిమాండ్, విభిన్న వృద్ధి, పెట్టుబడిదారులకు మంచి లాభాలు చేకూర్చింది. ఈ సంవత్సరం ఒక మైలురాయి సంవత్సరంగా సెట్ చేయబడింది. రికార్డ్-బ్రేకింగ్ ఆఫీస్ లీజులు, రెసిడెన్షియల్ సేల్స్ రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. ముఖ్యమైన విదేశీ పెట్టుబడులు, బహుళజాతి సంస్థల విస్తరణలు ఈ రంగం వృద్ధి సాధించాయని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.రియల్ ఎస్టేట్ రంగంలో ఈ ఏడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు సగం రోజులే మిగిలి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ రంగంలో ఏడాది చివరి నాటికి రూ. 5.10 లక్షల కోట్ల విలువైన ఇళ్లు అమ్ముడవుతాయని అంచనా. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారతదేశ గృహాల మార్కెట్ చాలా బలమైన స్థితిలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన నెలల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించవచ్చు. 2024లో దేశంలోని టాప్ 7 నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా బలమైన స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి.

రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా నివేదిక ప్రకారం.. ప్రస్తుత సంవత్సరంలో దేశంలోని 7 ప్రధాన నివాస మార్కెట్లలో రూ. 5.0 లక్షల కోట్ల విలువైన 3.05 లక్షల ఇళ్లు విక్రయించబడతాయని అంచనా. ఈ ఏడు నగరాలు ఢిల్లీ-%చీజ=%, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పూణె, హైదరాబాద్. 48.5 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.5,10,000 కోట్ల విలువైన 3,00,000 ఇళ్లను ఈ ఏడాది చివరి నాటికి విక్రయించే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.2024 సంవత్సరంలో గృహాల విక్రయాలు 9 నెలలు (జనవరి-సెప్టెంబర్) కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయని, ఈ కాలంలో 3,80,000 కోట్ల రూపాయల విలువైన 2,000,000 యూనిట్లు అమ్ముడయ్యాయని నివేదిక పేర్కొంది. పండుగల కారణంగా గృహాలకు డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నారు. సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో ఢిల్లీ-%చీజ=% అమ్మకాల విలువ, విక్రయాల ప్రాంతం రెండింటిలోనూ ముందంజలో ఉంది. ఇది పెద్ద, ప్రీమియం గృహాలకు బలమైన డిమాండ్‌తో నడిచింది. ఈ ప్రాంతంలో దాదాపు 90 మిలియన్ చదరపు అడుగుల స్థలం విక్రయాలు జరిగాయి. 39,322 యూనిట్లలో రూ.1,20,000 కోట్ల కంటే ఎక్కువ విలువైనది. ఇది గత సంవత్సరం మొత్తం అమ్మకాల కంటే ఎక్కువ. విక్రయించిన ఇళ్ల విలువ పరంగా ఎన్‌సిఆర్ తర్వాత ముంబై రెండవ స్థానంలో ఉండగా, విక్రయించబడిన ప్రాంతం పరంగా బెంగళూరు రెండవ స్థానంలో ఉంది. ముంబైలోని అపార్ట్‌మెంట్లు ఎక్కడ చిన్నవిగా ఉన్నాయో ఇది స్పష్టంగా సూచిస్తుంది. పండుగల సీజన్, హౌసింగ్ డిమాండ్ నాల్గవ త్రైమాసికంలో బలంగా ఉంటుందని భావిస్తున్నందున, బెంగళూరులో ఇంటి విక్రయాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. డిసెంబర్ త్రైమాసికంలో అమ్మకాలు 75,000 యూనిట్లను దాటే అవకాశం ఉంది గత మూడు త్రైమాసిక సగటుకు సమానంగా లేదా మించి, పూర్తి-సంవత్సర అమ్మకాలను 305,000 యూనిట్లకు తీసుకువస్తుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ సస్పెన్స్‌కు తెర..

ఛాంపియన్స్ ట్రోఫీ-2025 నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు తలెత్తిన గందరగోళానికి ఐసీసీ శుక్రవారం (డిసెంబర్ 13) తెర దించింది. ఈ మెగా క్రికెట్ టోర్నీ నిర్వహణకు సంబంధించి ఐసీసీ, పీసీబీ మధ్య ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం 2026లో భారత్‌లో జరిగే టీ20 ప్రపంచకప్ ఆడేందుకు పాక్ జట్టు భారత్‌కు రావడం లేదు. అంటే టీమ్ ఇండియా మ్యాచ్‌లు వేరే చోట నిర్వహించడం వల్ల పాకిస్థాన్ మ్యాచ్‌లు కూడా వేరే చోట నిర్వహించాల్సి వస్తుంది. నివేదికల ప్రకారం, ఐసిసి సమావేశంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించింది. దీని ప్రకారం టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఒకవేళ టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఆ మ్యాచ్ కూడా దుబాయ్ లోనే జరగనుంది. అంటే భారత్-పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్ జరిగితే ఆతిథ్య దేశం దుబాయ్ వెళ్లాల్సి ఉంటుంది. హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించాలని ఐసీసీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు షరతు విధించింది. ఆ క్లాజుకు ఐసీసీ కూడా అంగీకరించినట్లు సమాచారం. ఆ నిబంధన ప్రకారం 2026లో భారత్, శ్రీలంక వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగనున్న టీ20 ప్రపంచకప్‌ను శ్రీలంకలోని కొలంబో వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే, పాకిస్థాన్‌లో భారత జట్టు మ్యాచ్‌లు నిర్వహించే అవకాశాన్ని కోల్పోయినందుకు పీసీబీకి ఎలాంటి పరిహారం ఇవ్వడానికి ఐసీసీ నిరాకరించింది. అయితే, 2027 తర్వాత ఐసీసీ మహిళల ట్రోఫీని నిర్వహించేందుకు ఐసీసీ అంగీకరించినట్లు సమాచారం. నిజానికి ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటించకపోవడానికి ప్రధాన కారణం భారత్-పాక్ మధ్య జరిగిన టగ్ ఆఫ్ వార్. ఒకవైపు టీమ్ ఇండియాను పాక్ పంపేందుకు భారత ప్రభుత్వం అంగీకరించకపోగా.. మరోవైపు పీసీబీ కూడా హైబ్రిడ్ మోడల్ కు మేం సిద్ధంగా లేమని పట్టుదలగా ఉది. అయితే ఇప్పుడు టోర్నీని హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించేందుకు పీసీబీ అంగీకరించినందున ఈ టోర్నీ షెడ్యూల్ కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెలాఖరులో టోర్నీ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటాయి మరియు ఆ 8 జట్లను 4 జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీస్‌లో గెలిచిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 14-12-24 (4).pmd 4 12/14/2024, 12:34 AM